


**కరీంనగర్‌లో స్పాట్ఎడ్యుకేషన్ ఫెయిర్ సక్సెస్**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 09 జూన్, 2025 | పేజీలు : 06


### అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అనే నేను..
# ధర్మపురిలో మిన్నంటిన సంబురాలు



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః** కాంగ్రెస్ పార్టీ లో 1986లో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎన్నో అటు పోట్లు ఎదుర్కోంటు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఎదిగి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదివారం క్యాబినేట్ విస్తరణ జరిపిన నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గంలో ధర్మపురి ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్, సీనియర్ కాంగ్రెస్ నేత అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను అనూహ్యంగా మంత్రి పదవి వరించింది. ఆదివారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌లో గవర్నర్‌చే మంత్రిగా లక్ష్మణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అనే నేను...అంటూ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేశారు. 1968లో పెద్దపల్లిలో జన్మించిన లక్ష్మణ్ కుమార్ గోదావరిఖనిలో అడ్లూరి తండ్రి సింగేణిలో ఉద్యోగం చేయగా అక్కడే ఇంటర్ పూర్తి చేశారు. విద్యార్థి దశలో 1986–1994 ఎన్ఎస్‌యూ ఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా, 1996 కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన లక్ష్మణ్‌కుమార్ 2006లో ధర్మారం జెడ్పీటిసిగా, లక్ష్మణ్‌కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్మన్‌గా, ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2009 నూతనంగా ఆవిర్భవించిన ధర్మపురి రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. 2014 స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి టిఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌ను ఓటమి అంచుల వరకు తీసుకెళ్లి విజయం సాధించినా, నాటి అధికార ప్రభుత్వ ఒత్తిడికి అధికార యంత్రాంగం సాంకేతిక, తదితర కారణాలు చూపెడితే లక్ష్మణ్‌కుమార్ ఓడినట్లు ప్రకటించారు. తమ ఓటమిని సవాల్ చేస్తులక్ష్మణ్‌కుమార్‌హైకోర్టునుఆశ్రయించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి సిట్టింగ్ ఎంఎల్ఎ, క్యాబినేట్ మంత్రి, కొప్పుల ఈశ్వర్ 22వేలకు పైగా ఓట్ల మెజార్టీతో లక్ష్మన్‌కుమార్ విజయంసాధించారు.లక్ష్మణ్‌కుమార్ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా కొనసాగుతుండగా అనూహ్యంగా రాష్ట్ర మం త్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించ డంతో ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణు ల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.



### అడ్లూరిని అభినందించిన కిషన్‌రెడ్డి

ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీ కారం చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు , చంద్రయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్‌రెడ్డి అభినందించారు. ఆదివారం మంత్రిగా లక్ష్మణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయగా హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కిషన్‌రెడ్డి పూల బోకే అందించి అభినందనలు తెలిపారు.



### 'ధర్మపురి'లో సంబరాలు

**ధర్మపురి:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి లభించింది. తమ అభిమాన ఎమ్మెల్యేకు మంత్రి పదవి లభించిందనే వార్తతో నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఇప్పుడు ఏకంగా మంత్రి పదవి రావడంతో ధర్మపురి క్షేత్ర రూపురేఖలు గణనీయంగా మారనున్నాయనే చర్చ అప్పుడే స్థానికంగా మొదలైంది. మరో యాదగిరిగుట్ట క్షేత్రంలా ధర్మపురి ని అభివృద్ధి చేసి స్వామివారి రుణం తప్పకుండా తీర్చుకుంటారని స్థానిక ప్రజలు అంటున్నారు.



# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం/మందమర్రి :** చెన్నూరు ఎంఎల్ఎ జి. వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వరించడంతో పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ కూడలిలో బాణాసంచా పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దర్శనం మాట్లాడుతూ దివంగత కాక వెంకటస్వామి కల నెరవేరిందని, ఇద్దరు కుమారులను ఎంఎల్ఎగా చూడాలని ఆశయం నెరవేరిందని అన్నారు. అలాగే గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి సభ్యులుగా ఒక మంత్రిగా, ఒక ఎంఎల్ఎగా కావడం పట్ల చెన్నూరు ప్రజలు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సంబరాలు చేసుకున్నారని తెలిపారు. వివేక్ వెంకటస్వామి మంత్రి కావడంతో ఇప్పుడు చెన్నూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు పుల్లూరు లక్ష్మణ్, ఎస్‌సి సెల్ పట్టణ అధ్యక్షులు మెరువట్ల శ్రీనివాస్, సేవా జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ ఉపాధ్యాక్షులు కనకం రాజు, బూడిద శంకర్, ఆకారం రమేష్, మహంత్, అర్జున్, మంద తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# చేపలకు భలే గిరాకీ



**ప్రజాపక్షం/బోధన్:** మార్గశిర కార్తె సందర్భంగా ఆదివారం బోధన్ పట్టణంలోని చేపల మార్కెట్‌లలో సం దడి నెలకొంది. చేపల విక్రయదారులు చేపల రకాల ను బట్టి కిలో 120 రూపాయాల నుంచి 200 రూపాయాల వరకు విక్రయించారు. సాధారణ రోజులలో చేపల ధరలు తక్కువ ధరకే లభించేవని మార్గశిర కార్తె సందర్భంగా చేపల రేట్లు అధిక ధరతో విక్రయిస్తున్నారని వి నియోగదారులు వాపోయారు. పండగ రోజులలో ప్ర జల అవసరాలను బట్టి మార్కెట్‌లోని వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారని అధికారులు దీనిపై దృష్టి సారించి వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరలో విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/చిగురుమామిడిః** ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికిని కాపాడుకునేందుకే నానా పాట్లు పడుతున్నాయని, ధర్నాలకు దిగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజలు ప్రజాసంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో లేని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి ఒక్క పక్కా ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, దత్తత గ్రామం చిన్నముల్కనూర్‌ఓ 247 ఇండ్లు, హుస్నాబాద్‌లో 200 ఇండ్లు కలిపి నియోజకవర్గంలో 450మాత్రమేఇచ్చారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయించారని, ప్రతి ఇంటికి రూ.5లక్షల రూపాయలు ఇస్తారన్నారు. మండలంలోని నిరుపేదలై అర్హులైన 305 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలిచ్చారు. మంజూరులో అవకతవకలు జరగలేదని, గ్రామసభలను నిర్వహించి మండలంలో నాలుగువేల పైచిలుకు అర్హుల జాబితాను ఎంపిక చేశారన్నారు. కొద్దిపాటి బిసి బంధు యూనిట్లలో సీఎంఆర్ ఎఫ్, దళితబంధు పేరుతో పైసలు దండుకున్నారన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు అవినీతిపై మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే 1200 కోట్లు కేటాయించారన్నారు. గతం లో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కమీషన్లు వసూలు చేశారని, ఆధారాలతో నిరూపిస్తామని, కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడినట్లయితే నిరూపించాలని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేస్తున్నామన్నారు. డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, యువజన అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల నాయకులు పూల లచ్చిరెడ్డి, పూదరి వేణుగోపాల్, అందె సురేస్, గట్టు ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశం, మార్క రాజు, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, దేవేందర్ రెడ్డి, చెందబోయిన రాజు, అనువోజు బాలకృష్ణ తదితరులున్నారు.

## కొండగట్టులో యువకుడు దారుణహత్య

**ప్రజాపక్షం/మల్యాల :** కొండగట్టు దిగువ ప్రాంతంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసి, పూడ్చివేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతానికి చెందిన ఉప్పు రమణ రెడ్డి వయసు (30 )గల వ్యక్తి ఈ నెల 2 వ తేదీన వివాహ వేడుకల్లో భాగంగా హల్ది కార్యక్రమం లో పాల్గొని అక్కడున్న ఇతర యువకులతో గొడవకు దిగి ఆ రోజు నుండి కనిపించక పోవడం తో తన అన్న ఉప్పు నిరంజన్ రెడ్డి కి అనుమానం వచ్చి శనివారం స్థానిక పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆదివారం దర్యాప్తు చేపట్టగా కొండగట్టు దిగువ ప్రాంతం నుండి కొండ పైకి వెళ్లే మెట్ల దారి పక్కన ఉపాధి హామీ కందకల్లో పూడ్చివేసిన రమణ రెడ్డి మృత దేహన్ని గుర్తించి ,వెలికి తీసి ఎమ్మార్వో సమక్షం లో పంచనామా చేసి పోస్ట్ మార్టం నిర్వహించి,8 మంది అనుమానితులను అదుపులోకి తీసుకన్నామని,విచారణ చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని సీఐ నీలం రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మెట్‌పల్లి పట్టణంలోని మాతృశ్రీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి మాతృశ్రీ ఆసుపత్రి వైద్యులు పాపన్న రాజ్ కుమార్, మహిళల ప్రత్యేక వైద్యురాలు భారతీ రాణి పలు సమస్యలతో వచ్చిన మహిళలకు, వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కాగా ప్రజలు వందలాదిగా తరలివచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి వచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సలహాలు అందించడం ఎంతో అభినందనీయమని వైద్యుల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు

## మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు అభినందన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ కేబినెట్ విస్తరణలో కొత్తగా రాష్ట్ర మంత్రివర్గంలో ధర్మపురి ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కు మంత్రి పదవి రావడంతో ఆదివారం మధ్యాహ్నం రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి .వారి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,సరసాని తిరుపతి రెడ్డి ,పురం శెట్టి వెంకటేశం,రేవెల్ల లింగయ్య ,మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ ,కాంగ్రెస్ నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్ ,నల్ల రాంరెడ్డి ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** మండలంలోని సిరిసేడులో 2004–2005లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల అనంతరం ఆదివారం ఒకే వేదికపై కలుసుకున్నారు. ఐక్యమత్యంతో అందరూ కలిసి సొంత డబ్బులతో పాఠశాల ఆవరణలో విద్య నేర్పిన గురువులతో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయించారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ ద్వా రా కలుసుకున్న వారంతా తమ ఆత్మీయతను పంచుకుని ఆనందంగా గడిపారు. మధునయ్య, జగన్మోహన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మంగళపల్లి సంపత్, విజయలక్ష్మి, అకినపల్లి శ్రీనివాస్, పద్మావతి, బుర్ర రమేష్, రావుల రాజేశం, లక్ష్మి నారాయణ, పూర్వ విద్యార్థులు మోటపోతుల తిరుపతి, అనగోని రాజు, గొల్లపల్లి శ్రీకాంత్, కురుమిళ్ల రాజు, డాక్టర్ కనుకుల రాజు, బీనవేన కుమార్, మర్రి తిరుపతి, మర్రి కిరణ్, బత్తిని మల్లేష్, బొమ్మిడి కిషన్, ఎర్రం రాము, కోడం రాజేశ్వర్‌రావు, సింగిరెడ్డి సుమలత, నాగపురి మమత తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసుకున్న లబ్ధిదారులు



**ప్రజాపక్షం/చిగురుమామిడిః** కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రుణపడి ఉంటామని చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ లబ్ధిదారులు నల్లగోని కనకమ్మ రాజవీరు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు కోసం ఎన్నో రోజులు వేచి చూశామని, గత ప్రభుత్వంలో నానా ఇబ్బందులు పడ్డామని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, 5వందలకే సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు మరెన్నో సంక్షేమ పథకాలు మంజూరు చేశారని తెలుపుతూ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ మేరకు ఎవరూ అధైర్యపడొద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ధైర్యం ఇచ్చారని తెలిపారు.

## నృసింహాలయంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేరిట పూజలు





**ప్రజాపక్షం / ధర్మపురి :** స్థానిక ఎమ్మెల్యేఅడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొందడం పట్ల జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నందీచౌక్ వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం అడ్లూరి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు.మినిస్టర్స్ క్వార్టర్స్‌లో అడ్లూరికి స్వామి వారి ప్రసాదం, చిత్రపటం అందించి శేషవస్త్రంతో సన్మానించారు. పీసీసీ సభ్యులు ఎస్.దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్,చిలుముల లక్ష్మ ణ్, చీపిరిశెట్టి రాజేష్, సంగ నర్సింహులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఎస్.గణేష్, ఏ.మహేందర్, శ్రీధర్, సాయి కిరణ్, జి.రవీందర్, బి.వెంకటేష్, నాయకులు రఫియోద్దీన్, ఎస్.ఆనంద్, షబ్బీర్, సత్యం, లక్ష్మ ణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పసరు మందుతాగి..

**ప్రజాపక్షం/ఎల్లరెడ్డిపేట :** మండల కేంద్రానికి చెందిన నేవూరి లలిత(50) పసరుమందు త్రాగి మృత్యువుతో పోరాడి మరణించిన సంఘటన నెలకొంది.వివరాలలోకి వెళితే పోలీసులు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మృతురాలు హైబీపి,షుగర్ వ్యాధితో ఇరవై సంవత్సరాల నుండి భాదపడుతుందని పేర్కొన్నారు.లలిత ఆరోతేదిన రాత్రి తొమ్మిది 45 నిమిషాలకు కిరాణషాపు మూసివేసి ఇంటికి వెళ్ళే సరికి వాంతులు చేసుకుంది.కింద పడిపోయి నోటి నుండి పసరు కారుతుండగా వెంటనే మండలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్లు చేస్తుండగా ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం తీసుకెళ్ళగా అక్కడ డాక్టర్లు పరిశీలంచగా లలిత మృతి చెందినది వైద్యులు దృవీకరించారు.గుర్తు తెలియని నాటుమందులు కొని పసరు తాగి చనిపోచిందని సరియైన కారణం కోసం కుమారుడు నేవూరి కళ్యాణ్ పోలీసులకు పిర్యాదు చేయగా దరఖాస్తును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని మీడియాతో ఎల్లారెడ్డిపేట ఎస్సైరమాకాంత్ తెలిపారు.

## సర్కారుబడికి వేళాయే...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.శనివారం ఇంటింటా తిరుగుతూ పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని కోరారు.పాఠశాలలో అగ్మిషన్లు పెంచడమే అధికారులు ప్రముఖపాత్ర పోషించాలని నాణ్యమైన విద్య సర్కారుబడిలో అందుతుందని తెలియచేయాలని మండల విద్యాధికారి తెలియచేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో,రాజన్నపేట,గొల్లపల్లి,బొప్పాపూర్ అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరో తారిఖు నుండి 19 వరకు బడిబాట ఉంటుందని విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు.అంగన్వాడి కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల అద్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్యా భోధిస్తున్నామని ప్లే స్కూల్ మెటిరియల్,యూనిఫాం,ఫోషకాహారం అందచేస్తున్నామని తెలిపారు.అంగన్వాడి విస్తృత సేవలు కూడ ప్రజలలోకి తీసుకెళ్ళి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు.కార్యక్రమంలో దబ్బెడ హన్మాండ్లు ,మధుసుధన్,గోపాల్‌రావ్,మాజి రాజన్నపేట సర్పంచ్ ముక్కశంకర్,ఉపాద్యాయులు గోపి,శ్రీనివాస్,శంకర్,సంపత్,శ్రీనివాస్,ఉపాద్యాయులరాల్లు బడిబాట ప్రచారంలో పాల్గొన్నారు.

## మాగంటి మృతి బాధాకరం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆదివారం ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.మండల బీఆర్ఎస్ అద్యక్షులు వర్సకృష్ణ అద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఆయన అకాల మృతి పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నమని మాజి జడ్పీటీసీ చీటిలక్ష్మ ణ్‌రావు చెప్పారు.ఎడ్లసందీప్,నర్సింహరెడ్డి, సీత్యా, నర్సింహులు, మురళి,సుధాకర్‌రావు,హసన్ ఉన్నారు.



## నేడు విద్యుత్ కోత

**ప్రజాపక్షం/మల్యాల:** మల్యాల మండలం తక్కలపల్లి 11 కేవి విద్యుత్ ఫీడర్ పరిధి లో సోమవారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ ఈ దయానంద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల గ్రామ వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, కావున వినియోగదారులు ఏ ఈ వివరించారు.

## ముగిసిన 'సాన్వి' బ్యాడ్మింటన్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాల ఆద్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ డా.బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంటులో రెండు విభాగాలుగా ఆటలు జరిగాయి. మొదటి విభాగం 35 ప్లస్ విభాగంలో వంది మంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. చాలెంజ్‌గా జరిగిన బ్యాడ్మింటన్ టోర్నమెంటులో ఫైనల్‌లో విజేతలుగా శరత్ కుమార్, శ్రీకాంత్ (హుజురాబాద్)లు నిలిచారు. రన్నర్‌గా కరీంనగర్‌కు చెందిన చారి, రాజులు నిలిచారు. రెండవ విభాగం అండర్ 18 బాలురలో విన్నర్‌గా సంజయ్, హర్షవర్ధన్‌లుగెలుపొందారు.రన్నర్‌గా శ్రీజ్ఞాన్, క్షితిజ్‌లు నిలిచారు. బాలికల విభాగంలో మేఘన, సంజన విజేతలుగా గెలుపొందారు. రన్నర్‌గా వైశాలి, హర్షితలు నిలిచారు. వీరందరికీ సాన్వి విద్యాసంస్థల అధినేత మునీందర్ విజేతలకు రూ.3 వేలు నగదు బహుమతితో పాటు మెమొంటో బహుకరించారు. రన్నర్‌గా నిలిచిన వారికి రూ.2 వేల నగదుతో పాటు మెమొంటో అందజేశారు. ఈ సంధర్బంగా మునీందర్ మాట్లాడుతూ సాన్వి ద్వారా చదువుతో పాటు క్రీడల్లో శిక్షణ ఇచ్చి దేశానికి సేవ చేసే పౌరులుగా తీర్చిదిద్దామని అన్నారు. క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం ఇస్తామన్నారు. విశిష్ట అతిధి కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌సెక్రటరీగుంటపల్లిస్వామి,మాస్టర్స్ బ్యాడ్మింటన్‌అకాడమీసెక్రటరీబాబు,కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుడు నామ రమేష్, కందుకూరి శంకర్, రాజిరెడ్డి, కోచ్‌లు మధుకర్, గంగరాజు, రవి, లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు.

## రామగుండం ఐటిఐలో... నేడు అప్రెంటిషిప్ మేళా

**ప్రజాపక్షం/గోదావరిఖని:**రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లో సోమవారం ఉదయం 930 గంటల నుంచి ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఇ.సురేందర్, టీవో పి.విద్యాసాగర్‌రెడ్డిలు తెలిపారు. బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంటు కర్మాగారం, ఆదర్శ ఆటో మోటివ్స్, ఉషా ఇంటర్నేషనల్, తోషిబా ట్రాన్స్ ఫార్మర్, వరుణ్ మోటార్స్, ఎల్ అండ్ టి కన్‌స్ట్రక్షన్స్‌లతోపాటు మరికొన్ని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు మేళాకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఐ.టి.ఐ. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మెకానిక్ డిజిల్, మోటార్ మెకానిక్, వెల్డర్, మెషినిస్టు, ప్లంబర్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, కోపా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆత్మీయుల అపూర్వ సమ్మేళనంలో.. ఆనాటి జ్ఞాపకాలు



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 2005,06 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ సందర్భంగా వారు చిన్ననాటి మధుర జ్ఞాపకాలు స్నేహితులతో గుర్తు చేసుకున్నారు. విద్యను బోధించిన గురువులను చూసి వారు భావోద్వేగంతో అభివందనం చేశారు. కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో సంతోషంగా ఉందని అన్నారు. చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటే చాలా సంతోషంగా ఉందని, చిన్ననాటి స్నేహితులను ఎప్పటికి మరిచిపోలేమని, ఎవరూ ఏ స్థానంలో ఉన్న స్నేహం అందరిని కలుపుతుందని వారు అన్నారు. అనంతరం వారు గురువులకు సన్మానం చేసి అందరూ కలిసి సంతోషకరమైన భోజనం చేశారు. ఇలాంటి సమ్మేళనాలు పూర్వ విద్యార్థులైన స్నేహితుల మధ్య స్నేహబంధాన్ని పెంపొందిస్తుందని, కష్ట సుఖాల్లో ఒక్కరికి ఒక్కరం ఉన్నామన్నా భావనతో ధైర్యంగా ఉంటారని ఇది మంచి అపూర్వ కలయిక అని, చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకోవడానికి ఇది వేదికని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## శుభకార్యాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ బిజీబిజీ



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలో ఆదివారం కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వివాహాలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గూడెంలో మహేశ్వర గార్డెన్‌లో బిజెపి కార్యకర్త బెదుర అరుణ్ సోదరి జ్యోత్స్న వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏఎమ్ఆర్ గార్డెన్‌లో కొండాపూర్ బిజెపి కార్యకర్త భగత్ పటేల వివాహానికి హజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే నామాపూర్ మాజీ మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ కూతురు వివాహం అయిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి గ్రామం చీకోడ్ వెళ్లి కరెడ్ల మల్లారెడ్డి కూతుళ్లు, కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం మండల నాయకులు కార్యకర్తలు బండి సంజయ్‌ను శాలువాలతో సత్కరించారు. అలాగే వివిధ కుల సంఘాల నాయకులు ఆయనకు అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. బండి సంజయ్ వెంట జిల్లా అధ్యక్షులు గోపి, రాష్ట్ర, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా మట్టి దందా!




**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మట్టి దందా జోరుగా కొనసాగుతుంది. ప్రభుత్వ సంబంధిత శాఖల నుండి రెవెన్యూ మైనింగ్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పోతుగల్ ఇటుక బట్టీలకు ఇష్టారాజ్యంగా మట్టిని టిప్పర్లతో తరలిస్తున్నారు. అధిక లోడ్ టిప్పర్లతో మట్టి తరలించడం వల్ల గ్రామంలో వేసిన రోడ్లు పూర్తిగా ద్వంసం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తరలింపు అధికారుల సహకారంతోనే సదరు వ్యక్తి యథేచ్చగా మట్టి తరలిస్తున్నాడని ఆరోపించారు. ఈ అక్రమ మట్టి రవాణాపై ఎవరూ దృష్టి సారించకపోవడంతో వారికి అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. జెసిబి, హిటాచి సహాయంతో మట్టిని తవ్వుతూ టిప్పర్ల ద్వారా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని అన్నారు. అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలతో రూ.లు లక్షల ఖనిజ సంపద తరలిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం.

## రామగుండం రెవెన్యూమేళాలో దరఖాస్తుల వెల్లువ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం రెవెన్యూ మేళాను నిర్వహించారు. తమ నివాసం వాణిజ్య కేటగిరిలోకి చేర్చినందున పన్ను ఎక్కువగా వస్తుందని కొందరు, ఆస్తి పన్నుకు సంబంధించి కొలతలు సవరించి పన్ను తగ్గించాలని, పేర్లలో అక్షర దోషాలు సరి చేయాలని మరికొందరు ఈ మేళాలో దరఖాస్తులు సమర్పించారు. ఈ మేళాలో స్వీకరించిన దరఖాస్తులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు), నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు తెలిపారు. సీనియర్ అకౌంటెంట్‌లు రాజ్‌కుమార్, రవితేజ, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దాసరి లలిత మల్లేష్ ప్రథమ పుత్రిక రచన రమేష్ వివాహానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బకతట్ల వినీత్,అకోజు అశోక్ చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనం.. రాజునాయక్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లానాయక్‌తండా గ్రామ తాజా మాజీ సర్పంచి బదావత్ రాజునాయక్ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారని పలువురు ఆయనను కొనియాడుతున్నారు. సామాజిక సేవలో ముందుంటూ మంచి మనసున్న వ్యక్తిగా అందరి మన్ననలు పొందుతున్నాడు. ఎప్పటిలాగే అతడు ఆదివారం గ్రామంలో పేద యువతి లహరి వివాహం మహేష్‌తో జరగగా తన వంతు సాయంగా రాజునాయక్ రూ.10,000 లను అందజేశారు. లహరి తల్లిదండ్రులు గట్టయ్య, జ్యోతిలకు ఆర్థిక సాయం అందజేసినట్లు రాజునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్ సతిమణీ లక్ష్మి, సరిత, మంజుల, సారయ్య, జుమ్కీలాల్, జైపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో శ్రీదాసాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీగణపతి, సీతారామలక్ష్మణ, పార్వతీ దేవి కుమారస్వామి, స్థిర ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు మురళీశర్మ, నారాయణశర్మ, రామాచారిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు,యజ్ఞాలు, యాగాలు, అభిషేకాలు, ప్రతిష్టాపన పూజలు చేపట్టారు. లింగాపూర్ గ్రామ ప్రజలతోపాటు హనుమన్ భక్తులు, దీక్షాపరులు దేవతామూర్తులను దర్శించుకున్నారు.

## మృగశిర కార్తెకు జోరుగా సాగిన చేపల అమ్మకం




**ప్రజాపక్షం/ఎడపల్లి:**వర్షకాలానికి నాంది పలికే మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఖరీఫ్ సేద్యం కోసం ఉగాది తరువాత పొలాలను దక్కిదున్ని విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకొని రోహిణి కార్తెలో కురిసిన ఓ మోస్తారు వర్షానికి రైతులు వరి, కంది, పెసరా సాగుకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. జూన్ మొదటి వారంలో వచ్చే మృగశిర కార్తె వర్షానికి సూచికగా ఆరోజు గ్రామీణ ప్రాంతాల్లో పండగను చేసుకొని మారుతున్న వాతావరణానికి సిద్ధమౌతారు. ఈ కార్తె ఆరంభంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం చేపల అమ్మకాలు విరివిగా కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం ఆనవాయితీ వస్తుంది. మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో చేపల విక్రయదారులు వంద రూపాయాలకు కిలో చేపలు విక్రయించగా జాన్కంపేట్, ఏఆర్పీ క్యాంప్ తదితర గ్రామాల్లో కిలో చేపలు 120రూపాయాలకు విక్రయించారు. ప్రత్యేకంగా వెలసిన చేపల అమ్మకం కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ప్రజలు పోటీపడి చేపలను కొనుగోలు చేశారు.

**మోర్తాడ్:**మృగశిర కార్తె తొలి రోజున చేపలు తింటే ప్రజల ఆరోగ్యానికి మ ంచిదని ఆస్తమా, ఉబ్బసం, వంటి వ్యాధులు దరిచేరవని ప్రజల నమ్మకం. అందులో భా గంగానే ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మృగశిర కార్తె సందర్భంగా చేపలకు ఫుల్ డిమాండ్ లభించింది. మండల కేంద్రంతో పాటు ధర్మోరా, శెట్పల్లి, దొన్కల్, పాలెం, తిమ్మాపూర్, వ డ్యాట్, సుంకెట్ తదితర గ్రామాల్లో చేపల మార్కెట్లలో సందడి నెలకొంది. ఆయా గ్రా మాల్లోని మార్కెట్లలో సైతం చేపల కోసం ప్రజలు గంటల తరబడి క్యూ కట్టి నిలబడి చేపలు తీసుకెళ్లారు. మృగశిర కార్తె ప్రజలు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుందని స్థానిక ప్రజలు తెలిపారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి పాటు పడాలి

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ప్రజాపక్షం/బైంసా:**బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.నూతనంగా ఎన్నికైనా పట్టణ కమిటీని సన్మానించిన సందర్భంగా మాట్లాడారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాల్సిందింగా సూచించారు.బైంసా పట్టణ అధ్యక్షుడిగా నియామకమైన రావుల రాము,పట్టణ ఉపాధ్యక్షులు గా సి.హెచ్.వెంకటేష్,గాలి రాజన్న,తుమొల్ల దత్తాత్రి,గడ్డం సాయినాథ్,ప్రధానకార్యదర్శులుగాదగ్గే శ్రీకాంత్,సిందే కపిల్,సెక్రటరీలుగా శాంత గాడేకర్,చర్ల సుభాష్,సందుల్ల శంకర్ ,జాదవ్ మన్మోహన్ పటేల్ తో పాటు కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## లక్కంపల్లి సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు ఎప్పుడో?




**ప్రజాపక్షం /నందిపేట్ :**నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రానికి సమీపంలో లక్కంపల్లి గ్రామ శివారులో ప్రత్యేక ఆర్థిక మండలి (స్మార్ట్ ఆగ్రో ఫుడ్ పార్కు) 2009 సంవత్సరంలో రూపకల్పన చేశారు. వ్యవసాయ అనుబంద ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అప్పట్లో 429 ఎకరాలు దీనికోసం కేటాయించారు. అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో కేంద్ర ఆర్తిక మండళ్ళ అభివృద్ధి శాఖ మంత్రి హర్సిమ్రన్ కౌర్ అవసరమైన నిధులు విడుదల చేశారు. అవసరమైన రోడ్లు నీటి సదుపాయం కల్పించారు. పసుపు శుద్ధి కర్మాగారం, బ్యాగుల తయారీ, రైస్ మిల్లుల ఏర్పాటు చేశారు. అప్పట్లో పతంజలి సంస్థ ఏర్పాటు కు ముందుకు వచ్చినా నాయకుల ముడుపుల వల్ల వెనక్కిపోయింది. దాదాపు 1213 సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయడానికి యాజమాన్యాలు ముందుకు రాలేదు. సుమారు 109 కోట్లు ఖర్చు చేసి ఈ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసినా ఫలితం లేదు. గోదాములు వృధాగా మారాయి. అటు కేంద్రంగాని, ఇటు రాష్ట్రం గాని దీని గురించి పట్టించుకోకపోవడం బాధాకరం. ముఖ్యమంత్రి కాకముందు రేవంత్ రెడ్డి అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రస్తుతం తనకు ఏమి తెలియదన్నట్టు వ్యవహరించడం విడ్డూరకరం. ఈ సెజ్ గురించి ఆలోచించాలి.

## ప్రతీ ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారుకావాలి

### అర్బన్ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి:** హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గాంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పట్టాభిషేకులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గాంలో శివాజీ విగ్రహావిష్కరణ జరుపుకోవడం శుభపరిణామమన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావలన్నారు. హిందూ సమాజంపైన జరుగుతున్న దాడులకు, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి ప్రతి ఇంట్లో ఒకరు ఛత్రపతి శివాజీ తయారు కావలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరునిలా తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయి నేటి మహిళలకు ఆదర్శమన్నారు. చిన్నప్పటికీ నుండే పిల్లలకు ఉగ్గుపాలతో వీరత్వాన్ని నేర్పించాలన్నారు. గోవులను తల్లిగా భావించే హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతున్న ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరించడంపై మండిపడ్డారు. గోవధను హిందువుల అంత ఒక్కటై ఎదుర్కొవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్న ప్రభుత్వం ఓ వర్గానికి కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై హిందూ ఆడబిడ్డలపై దాడులు జరిగితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో శివాజీ మహారాజ్, సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణరావు, కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజేశ్వర్, సభ్యులు పాల్గొన్నారు.

## పోడు భూములపై కేంద్రం కుట్రలను ఐక్యంగా ఎదుర్కొనాలి

### సిపి(ఐ)ఎం రాష్ట నేతలపిలుపు




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పోడు భూములను అటవీ భూములుగా మార్చే కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రజలు,రైతాంగం ఐక్యంగా ఎదుర్కొని తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆడివయ్య,ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం రోజున ఇంద్రనగర్ లోని పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ దుర్గం నూతన్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆడివయ్య,ఉడుత రవీందర్ మాట్లాడుతూ ఖానాపూర్ ప్రాంతాన్ని కొత్తగా టైగర్ జోన్గా ప్రకటించడం అన్యాయం అని విమర్శించారు.ఈ ప్రకటనతో జిల్లా అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు.ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకాలు,రోడ్లు,మంచినీటి బోర్లు,త్రీఫేస్ విద్యుత్ సరఫర్,అంగన్వాడీ,పాఠశాల భవనాల నిర్మాణాలు స్తంభించాయన్నారు ఇటీవల పట్టాలు ఉన్న భూముల్లో కూడా రైతులకు వ్యవసాయం చేసేదుకు అడ్డంకులు పెడుతున్నారని,1950 కి ముందు మ్యాప్ లన ఆధారంగా చూపి భూములను ఖాళీ చేయించేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.గిరిజనులు,గిరిజనేతర ప్రజలను ఊర్ల నుంచి తరిమివేయడమే ఈ కుట్రల వెనుక ఉద్దేశమని అన్నారు.కేంద్రం చేస్తున్న ఈ చర్యలకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు మౌనం వహించకుండా ఉద్యమానికి ముందుకు రావాలని సూచించారు.పాత టైగర్ జోన్ను విస్తరింపజేసి కొత్త ప్రాంతాల్లో ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ప్రకటించారు.ఈ నేపథ్యాన్ని ఉపయోగించి అటవీ భూములు,ఖనిజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీలు పులులతో సహజీవనం చేసిన వారేనని గుర్తుచేస్తూ,ఇప్పుడు పులుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు హరివేయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యపర్చుకుని విస్తృత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మె న. సురేష్,జిల్లా కమిటీ సభ్యులు తొడసం. శంబు ,ఫసి ఉద్దీన్,అవర్గ ముత్య ం,నాగేల్లి నర్సయ్య,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మన్మద్ గ్రామంలో పరామర్శించిన విట్టల్ రెడ్డి..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మన్మద్ గ్రామానికి చెందిన పి.రాజి ఇటీవలి స్వర్గస్తులు కావడంతో వారి కుటుంబానికి మనోధర్యాన్ని తెలియజేస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అలాగే రాజుర గ్రామంలోని మాజీ సర్పంచ్ ముత్త గౌడ్ అనారోగ్యంతో ఉండడంతో వారి కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలిత భోజన్న జుట్టు భూమన్న బోజారెడ్డి విట్టల సాయి ప్రసాద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఒకేరోజు నాలుగు పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 27వ తేదిన ఒకే రోజు నాలుగు పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం భక్తులకు కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డీపో మేనేజర్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయం, జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నరసింహ స్వామి ఆలయం, కొండగట్టు అంజన్న స్వామి ఆలయం, సిరిసిల్లా జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర్ స్వామి ఆలయంనకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ డిలక్స్ బస్‌తో నిర్వహించనున్నట్లు బోధన్ డిపో మేనేజర్ శ్రీ విశ్వనాథ్ తెలిపారు. ఈ నెల 27న శుక్రవారం రోజు ఉదయం 5గంటలకు బోధన్ డిపో నుంచి బస్సు బయలుదేరి అదేరోజు రాత్రి బోధన్ డిపోకు చేరుకుంటుందని అన్నారు. ఈ ప్రత్యేక ప్యాకేజ్ ద్వారా ఒక్కొక్కరికి 660రూపాయాలుగా ఛార్జీలు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఒకేరోజులో నాలుగు పుణ్యక్షేత్రాలను దర్శించే అరుదైన అవకాశం కుటుంబ సమేతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం కింద నంబర్లను 9959226001, 9985602789, 738 28 4 3 670, 6301415975, 9063449331 నంబర్లకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## నేడు దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం


**ప్రజాపక్షం/బోధన్:**బడిబాట కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులను గుర్తించడానికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు స్నేహ సోసైటీ ఫర్ రూరల్ కన్‌స్ట్రక్షన్ సంస్థ కార్యదర్శి సిద్ధయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఉదయం 10గంటలకు దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని దివ్యాంగులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎలుగుబంటి మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎలుగు బంటి మృతి చెందినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి పరిధిలోని ఫారెస్ట్ నర్సరీ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటు చేసుకోగా ఎలుగుబంటి రాత్రి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు అటవీ అధికారి రవిమోహన్ భట్ తెలిపారు. మృతి చెందిన ఎలుగుబంటికి ఇందల్వాయి ఫారెస్ట్ నర్సరీలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. రాత్రి సమయంలో 44 వ నెంబర్ జాతీయ రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు అటవీ ప్రాంతంలో నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఈ మధ్య చాలా వన్యప్రాణులు రోడ్డు దాటుతూ మృత్యువాత పడుతున్నాయని ఈ విషయాన్ని గమనించి రోడ్డుపై వేగంగా వెళ్లవద్దని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్య..

### ప్రధానోపాధ్యాయులు శేఖర్



**ప్రజాపక్షం/బాన్సువాడ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్యతోపాటు మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడం జరుగుతుందని ప్రభు త్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ అన్నారు. ఆదివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కోనాపూర్, సంగోజిపేట్, పులిగుండు తండా గ్రామాల్లో బడి ఈడు పిల్లల వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని, విద్య ద్వారానే సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలను ఆదరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం నర్సింగ్‌రావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నా రు.

## నెట్వర్క్ రాక రేషన్ వినియోగదారుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని రేషన్ షాపు వద్ద గ్రామంలోని రేషన్ వినియోగదారులకు తప్పని తిప్పలు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నెట్వర్క్ అందక దాదాపు 3 నుండి 4 గంటలు వెయిటింగ్ చేయడం జరుగుతుందని అలాగే వ్యవసాయ పనులు,కూలీ తదితర పనులు చేసుకునే వారికి ఇబ్బంది కలుగుతుందని ఇబ్బందులు కలగకుండా ప్రజల సౌకర్యార్థం నెట్వర్క్ అందేలా అధికారులు నాయకులు చరయలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## ఆలయ చైర్మన్‌ను సన్మానించిన యూత్ సభ్యులు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** దిలావర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాలువ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చైర్మన్ ను ఆదివారం రోజు కాల్వ గ్రామంలోని లెవెన్ స్టార్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మురుగుతో కాలనీవాసుల అవస్థలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** మురుగు నీటితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంలోని కసబ్ వాడిలోని పోచమ్మ ఆలయం పక్కన నివాసముంటున్న స్థానిక ప్రజలు మురుగువాసనతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో ఇండ్లలోని నీరు ప్రధాన కాలువకు వచ్చేలా అవకాశం ఉండగా అదే కాలనీకి చెందిన ఒక వ్యక్తి ప్రహారీ నిర్మించడంతో నీరు అక్కడే నిలుస్తుదని, కాలనీకి చెందిన పలువురు ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

## దేశ అభివృద్ధి సంక్షేమం బిజెపి ప్రభుత్వంతోనే...

**ప్రజాపక్షం/ బాన్సువాడ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేయాలని, దేశం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో అభివృద్ధి చెందడానికి బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు పోతుల బొగుడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు ఆదేశాలతో మోర్చా మండల అధ్యక్షుడిగా సాయిలు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా అనిల్, మండల అధ్యక్షుడుగా కర్రోల గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శిగా ధనుంజయ్, మండల ఉపాధ్యక్షులుగా చందూరి సాయిలు తదితర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మాండ్లు, నాయకులు దనుంజయ్, లక్ష్మణ్, దత్తాత్రి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఇబ్బంది పడుతున్నారు..పాఠశాలను తెరిపించండి

### టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి.శాంతికుమారి

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పాఠశాల మూతపడడంతో అక్కడ చదువుతున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలను తెరిపించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి.శాంతికుమారి అన్నారు. టిఎస్‌యుటిఎఫ్ ప్రచార జాతలో భాగంగా ఆదివారం ఉదయం కాగజ్‌నగర్ మండలం వల్లకొండ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గత విద్యా సంవత్సరం నుండి మండల పరిషత్ పాఠశాల మూత పడి ఉన్నందున సుమారు 10 మంది పిల్లలను ఇతర పాఠశాలలకు పంపిస్తున్నామని, ఈ పాఠశాలలు దూరంగా ఉండడం వల్ల ఆటోలో పంపించేందుకు అధిక ఖర్చుతో ఆర్థిక భారంగా మారుతుందని తమ దృష్టికి తీసుకొచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ మూతపడ్డ పాఠశాలను తెరిపించేందుకు మా యూనియన్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ప్రాతినిధ్యం చేసి పాఠశాలను తెరిపిస్తామని, మీ పిల్లలను ఇతర పాఠశాలలకు పంపించకుండా ఈ ఊరి పాఠశాలలోనే చదివించాలని కోరారు. ఈ విషయాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా పాఠశాలను తెరిపించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆమె తెలిపారు. ఈ ప్రచార జాతలో జిల్లా కార్యదర్శి , మండల నాయకులు సురేష్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి:ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని సీతారాంనగర్, ఆనంద్‌నగర్ ఆర్యవైశ్య హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో గుజరాతి భవన్‌లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాత్మిక సేవ రంగాలలో సంపద సృష్టించడంలో ముందంజలో ఉన్న ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా ఎదగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కింద అగ్రవర్ణ పేదలకు ఒక వరంలా మారిందన్నారు. విద్యా, ఉపాధి రంగాలలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులానికో కార్పోరేషన్ పెట్టి కాంగ్రెస్ నాయకులకు చైర్మన్ పదవులిచ్చి ఉపాధి కల్పించారు. తప్పితే అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. అందులో వైశ్య కార్పోరేషన్ అభివృద్ధికి కేటాయించిన నిధులు శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్యవైశ్యులపై ఉన్న కపట ప్రేమకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులు రాజకీయాలకతీతంగా ఒకటి కావలన్నారు. అసోసియేషన్ వివిధ సంఘాల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## పాఠశాలలోని శిథిలావస్థలో ఉన్న గదులు



**ప్రజాపక్షం/కడెం :** కడెం మండలంలోని పాత మద్దిపడగ ఉన్నత పాఠశాలను సందర్శించి,శిథిలావస్థలో ఉన్న గదులను జిల్లా విద్యాధికారి డి.రామారావు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు,ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ,గదుల పరిస్థితిని అంచనా వేసి,తగు చర్యల నిమిత్తం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.అవకాశముంటే కూల్చివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలలో శిథిలావస్థలో గల భవనాలను,గదులను గుర్తించాలని,వాటిని అలాగే ఉంచకుండా కూల్చివేసే ందుకు అనుమతులు తీసుకోవాలని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు,జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త లింబాద్రి,మండల విద్యాధికారి షేక్ హు స్సేన్,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు రాజేష్‌నాయక్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

### ఎమ్మెల్యే మక్కన్‌సింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవలన్నారు. రాజ్యాంగం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.గ్రామాభివృద్ధికి సహరిస్తానన్నారు. భగవాన్ బుద్ధ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి బౌద్ధ ఉపాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా స్థాపన కమిటీ అధ్యక్షులు గాలిపెల్లి దుర్గయ్య పంచశీల జెండాను ఆవిష్కరించారు.సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్ అధ్యక్షతన జరగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతిమణి మనాలి ఠాకూర్, ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం, ఫౌండేషన్‌సిఇఒ రాజేందర్, విగ్రహాదాత ఆసంపల్లి శ్రీనివాస్, శిలాఫలక దాత ఆరుముళ్ల శ్రీనివాస్, మాది గ మిత్ర మండలి ఉపాధ్యక్షుడు , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు , రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు , జాతీయ కార్యదర్శి , తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షుడు , బిఎస్‌పిపార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడుఇ, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లిజిల్లాఅధ్యక్షులు,బోధిసత్వసమాజ్‌అధ్యక్షులు , ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయని కామెర పద్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైంసా లో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం..



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో నీ హిందు వాహిని మహిషా ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య వాద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని హిందు వాహిని తెలంగాణ ప్రాంత యువ వాహిని సహ ప్రముఖ్ చింతపండు మహేష్ హిందూ వాహిని తెలంగాణ ప్రాంత సహ ప్రచార ప్రాముఖ్ శ్రీకాంత్ నూతన హిందూ వాహిని మహిష కమిటి(అధ్యక్షుడు) సంయోజక్ బజనొల్ల వినాయ్‌క్ సహ సంయోజక్ ఆకుల చరణ్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ్ చింతపండు మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో తొలి హైందవ సింహాసనాదీసుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.శివాజీ మహారాజ్ రాజ్యభిషేకం ద్వారా హిందూ స్వాభిమానం ఎలా మేల్కొన్నదీ,ఆయన పరిపాలన,ధైర్య సాహసాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయనీ చెప్పారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షడు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.వారు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక యువత కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై దేశ భక్తి సందేశాన్ని ప్రచారం చేశారు.బైంసా హిందూ సామ్రాజ్య దినోత్సవం ఉత్సాహంగా,అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## మూడవ రోజు బడిబాట...

### మూతపడ్డ వల్లకొండ పాఠశాల పునః ప్రారంభం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి గ్రామంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మూడవ రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మూతపడ్డ వల్లకొండ ప్రాథమిక పాఠశాలను ఈ విద్యాసంవత్సరం పునః ప్రారంభించి ఉపాధ్యాయులను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు గ్రామస్థులతో చర్చించి విద్యార్థులను పాఠశాలకు పంపించే విధంగా కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని బడిఈడు పిల్లలందరిని మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పాలని గ్రామ పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం అవుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గ్రామ పెద్దలు అర్జున్, శంకర్, మల్లేష్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు రాజమణి, రామా, అనందిత, రవికుమార్, ఉమేష్, ఏటుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు



**ప్రజాపక్షం/ చెన్నూరు:** చెన్నూరు పట్టణ కేంద్రంలో భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. అమాయక ప్రజల స్థలాలపై కన్నేసి ఎలాగైనా కబ్జాలు చేయాలనే పంథాలతో అధికారుల సహకారంతో పట్టణానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు తన సహచరులతో బృందంగా ఏర్పడి తప్పుడు పత్రాలు సృష్టిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతుండగా శనివారం రోజున రాత్రి వేళ సైతం పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్యకు చెందిన స్థలంలో హద్దులుగా ఏర్పాటు చేసిన పోల్లను తొలగించారు. పట్టణంలోని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి తన సహచరుల ద్వారా తన స్థలాన్ని కబ్జా చేసేందుకు తప్పుడు పత్రాలు సృష్టించి తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితుడు భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు నెలల్లో తాను ఏర్పాటు చేసుకన్ను హద్దులను తొలగించడం ఇది మూడోసారి కాగా, వారిపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదంటూ వాపోయారు. ఇప్పటికైనా తన స్థలాన్ని కబ్జాకు ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పట్టణంలో తనలాంటి బాధితులకు భూ కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించాలని భద్రయ్య వేడుకుంటున్నారు.



## ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/గుమ్మడిదల :** గుమ్మడిదల మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామంలో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే నాణ్యమైన విద్యా అవకాశాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా సీటిజన్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి ,మౌళిక వసతుల కల్పనకు తమ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలో చేరేలా ప్రతి ఇంటికి వెళ్తూ అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులను అబినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కూల్చేశారు నిర్మించడం వదిలేశారు

**ప్రజాపక్షం/రేగోడ్ :** ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ కూల్చివేసి నిర్మిచకపోవడంతో పందులు కుక్కలు పశువుల సంచరిస్తున్నాయి రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రి లో 24 గంటల సర్వీస్ కొనసాగుతుంది ప్రహరీ గోడ లేకపోవడంతో మూత్ర విసర్జన చేస్తున్నారని వైద్య సిబ్బంది తెలిపారు రాత్రి వేళలో పశువులు పందులు కుక్కలు సంచరిస్తున్నాయిని వైద్య సిబ్బంది తెలిపారు గతంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం ప్రహరీ గోడ కూల్చివేసి వదిలేశారు అప్పట్లో కూల్చిన ప్రహరీ గోడల నిర్మించి ఇస్తామని చెప్పినప్పటికి పట్టించుకోలేదని వైద్య సిబ్బంది తెలిపారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అసుపత్రి ఆకస్మాత్తుగా తనిఖీ చేయగా పరిసరాలను నిర్మించుకోవాలని వైద్య అధికారి వికాస్‌కు ఆదేశలు ఇచ్చారు కూల్చిన ప్రహరీ గోడ నిర్మించాలని పలుమార్లు తెలిపిన పట్టించుకోంచుకోవడం లేదని వైద్య సిబ్బంది తెలిపారు.

## జోరుగా అక్రమ కలపాలను రవాణా



**ప్రజాపక్షం/రేగోడ్:** మెదక్ జిల్లాలో రేగోడ్ కేంద్రంలో అయా గ్రామ తాండాలో మానవ మనుగడకు తుదినుండి చివరి వరకు వృక్షలు ఏంతగనో దోహద పడుతాయి కాని అలాటి చెట్లను అక్రమంగా, నరుకుతున్నా సంబదిత పారేస్ట్ అదికారులు మాముల్లకు లాలుచి పడి వనసంపదను తరిగింస్తున్నారు.అక్రమార్కులకు ప్రోత్సహించడంతో ప్రతి నిత్యం లారీల్లో ట్రాక్టర్ లో కళప రావాణా ముడు పూవ్వులు అరుకాయలుగా కోనాసాగుతంది. ఎళ్ల తరబడిగా ఈదందకొనసాగుతున్నా అదికారులు పట్టించుకున్నా పాపన పోలేదు ,అక్రమ అధికారుల కారణంగా భావి తరలకు స్వచ్ఛమైన గాలి ప్రశ్నార్థకంగ మారే దుస్థితా రానుంది రేవెన్యు, పోలీస్ అధికారులు సైతం అమ్యములకు లాలుచి పడి ఇతంతంగాని కొనసాగింస్తున్నట్టు తెలుస్తుంది. వివరల్లోకి వేలితే రేగోడ్ మండల పరిధిలో ని జోరుగా అక్రమ కలపాలను కొనసాగుతున్నప్పటికి అధికారులు చూసిచూడనట్లు వెవరించడంతో అక్రమ కలపాలను రావాణా చేస్తున్న వ్యాపారులు ఇష్టరాజ్యంగా రైతుల నుండి చెట్లను తక్కువ ధరలకేచెట్లను కొనుగోలు చేస్తున్నరు తలుస్తుంది దర్జాగా తాండాల వద్ద డప్పింగా చేస్తూ ఇష్టరాజ్యంగా రేగోడ్ గాంధీ చౌక్ వద్ద నుండి విచ్చల విడిగా లారీలు ట్రాకర్లు తరలిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత ఆధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్ని రైతులు కోరుతున్నారు

## ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

### శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపు



**ప్రజాపక్షం/అక్కన్నపేట :** ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.శనివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ మహా గణపతి,నవగ్రహ ప్రతిష్ఠా,అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ మహోత్సవంతో పాటు చౌటపల్లి గ్రామ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహా ప్రతిష్టా మహోత్సవాల్లో మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్‌తో కలిసి పాల్గొని పూజలు చేశారు.. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్ చౌటపల్లిలో మాట్లాడుతూ ప్రతీ పల్లెలో ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ ఆలయాలు నిర్మించారన్నారు.పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.అనంతరం ఆయన రాకతో హుస్నాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ కులస్థులు పెద్ద ఎత్తున అక్కన్నపేటకు చేరుకొని షాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ముదిరాజులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### ముదిరాజ్ మత్స్యకార సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్



**ప్రజాపక్షం/అక్కన్నపేట :** ముదిరాజ్ సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట మత్స్యకార సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాష్ ముదిరాజ్‌ని కోరారు.శనివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో పర్యటించిన ఆయనను హుస్నాబాద్ ముదిరాజ్ మత్స్యకార సంఘాల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్‌తో కలిసి ముదిరాజ్ మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు.తెలంగాణలో ముదిరాజుల జనాభా అత్యంత ప్రాధాన్యతను కల్గి వున్నప్పటికీ ప్రభుత్వం వారి జీవనోపాధిని విస్మరిస్తోందన్నారు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముదిరాజుల జీవనాధారమైన చెరువుల్లో చేప పిల్లల పంపిణీ జరగకపోవడంతో వారి ఆదాయాన్నీ కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో పాలన యంత్రాంగం స్పందించి సకాలంలో చేప పిల్లల పంపిణీతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా నూతనంగా ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటులో ముదిరాజులు మత్స్యకార ప్రయోజనాలను పొందేలా చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీలో వార్డు విభజనపై అభ్యంతరం

### - అఖిల పక్ష సమావేశం నిర్వహణకు డిమాండ్



**ప్రజాపక్షం/గుమ్మడిదల :** గుమ్మడిదల ,బొంతుపల్లి వీరన్న గూడెం ,దోమడుగు, అన్నారం గ్రామాలను కలిపి ఇటీవల ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన నేపథ్యంలో వార్డు విభజన సక్రమంగా జరగలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ జడ్పిటీసీ సభ్యుడు కుమార్ గౌడ్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ రఘుకు వారు వినతి పత్రం అందజేశారు. గ్రామాల పరంగా సరైన వార్డు విభజన జరగకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి గ్రామానికి సంబందిత వార్డులను గ్రామాలను వరుస పద్దతిలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వార్డు విభజనపై చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీలను పిలిచి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ ,సూర్య నారాయణ, అంజనేయులు ,యాదవ్ కుంటి మల్లేష్, రఘు గౌడ్, కుంటి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..

### -సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వం విధి విధానాలను నిలిపి వేసి తక్షనమే చర్చలు జరపాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేశారు.కాశ్మీర్ పహల్గంలోదేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షన రహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27 మందికి పైగా మరణించారని దానిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తు అమాయక ఆదివాసీలను హతం చేయడం అప్రజాస్వామికమన్నారు.

## సిద్దిపేట జిల్లా సర్జికల్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక..

### -అధ్యక్షుడిగా డాక్టర్ భాస్కర్ రావు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా సర్జికల్ సొసైటీ నూతన కమిటీని సీనియర్ డాక్టర్ ఐలయ్య అధ్యక్షతన ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా డాక్టర్ భాస్కర్ రావు,ప్రధాన కార్యదర్శిగా డా.ఏ.భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా అలీపాషా లింగం,ట్రెజరర్‌గా సంపత్,సమయుక్త కార్యదర్శులుగా శివరాములు,లవ్యకుమార్,ఈసీ మెంబర్లుగా ఉమా మౌనిక,ప్రేమ్,శివ కుమార్,శ్యామ్ రావు,తేజస్వీని,వెంకటరమణా రెడ్డి,రవికాంత్‌లు ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైధ్య సేవలు అందిస్తామని ఈ నెల 9 నుండి 15 వరకు జాతీయ సర్జన్ డే వేడుకలను నిర్వహించడంతో పాటు 12న వాల్కథన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# దివ్యాంగులకు భరోసా కలిగించిన ప్రజావాణి

### దివ్యాంగుల ప్రజావాణిలో 15 దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** దివ్యాంగుల ప్రజావాణిలో 15 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన దివ్యాగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం ఆశాజనక వాతావరణాన్ని సృష్టించింది. దివ్యాంగుల ప్రజావాణిలో 15 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇందులో



ఇందిరమ్మ, ఇండ్లు పెన్షన్, విద్య ,ఉపాధి కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. ఒక్కో దివ్యాంగుడు తన సమస్యలను వివరిస్తూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా సంక్షేమాధికారిణి లలితా కుమారి లకు ఆర్జీలను సమర్పించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ దివ్యాంగుల పిర్యాదులను పరిష్కరించి వారికి శాఖల పరమైన సహాయం అందించాలన్నారు. వాటిని త్వరిత విచారణకు పంపించి తగిన సహాయం అందించాలని కలెక్టర్ స్పష్టంగా అధికారులను ఆదేశించారు. తక్షణమే సంబందిత శాఖల అధికారులను పిలిచి తగిన సూచనలు ఇవ్వడం కలెక్టర్ వైఖరికి నిదర్శనం ,ప్రతి మాసం దివ్యంగుల కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి దివ్యాంగులకు భరోసా కల్పించాలని కలెక్టర్ అదికారులకు సూచించారు. ఈ విధానం స్థానిక పాలనపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తోంది. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాల దిశగా అడగువేస్తున్న ఈ కార్యక్రమం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.